జాతీయ తెలుగు దినపత్రిక



ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం | 29 | ఏప్రిల్, 2025 | పేజీలు 4


# అభివృద్ధి పనులకు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- భూ సేకరణలో నష్టపోతున్న బాధితులకు ప్రభుత్వంచే మెరుగైన నష్టపరిహారం
- నేషనల్ హైవే భూసేకరణ బాధితులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ఖమ్మం ఆర్డీవో కార్యాలయం లోని ఆర్డీవో ఛాంబర్ లో నేషనల్ హైవే ప్రాజెక్ట్ భూ సేకరణ బాధితులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. చింతకాని మండలంలోని కోదుమూరు, వందనం గ్రామాల్లో భూసేకరణ చేసే భూ యజమానులు, రైతులతో కలెక్టర్ నష్టపరిహారం పై చర్చించారు. రైతులు తమ యొక్క సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. ఇప్పటికే జాతీయ రహదారి సూర్యాపేట దేవరపల్లి రోడ్డు వలన పొలాలు నష్టపోయి ఉన్నామని, అదే విధంగా గ్రామాల నుండి అమరావతి నాగపూర్ రోడ్డు రావడం ఈ రెండు రోడ్లు వలన గ్రామంలో చిన్న సన్న కారు రైతులు భూములు పూర్తిగా కోల్పోతున్నామని ఆవేదన తెలిపారు. కోదుమూరు, వందనం గ్రామాల రైతులు అత్యధిక నష్టపోయి ఉన్నామన్నారు. భూమిలో ఉన్న పైపులు, కట్టడాలు, ఇప్పుడు ఉన్న పంటలు సుబాబులు జామాయిలు చెట్లలను సర్వే చేసి మాకు అవార్డు కాపీ పాస్ చేసిన తర్వాత మేము కూడా సహకరిస్తామని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భూ సేకరణ కు అవార్డ్ పాస్ చేసినట్లు, ప్రభుత్వ పరిధిలో ఉన్న మెరుగైన పరిహారం అందజేయుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో గ్రామాలకు ప్రత్యేకమైన సర్వీస్ రోడ్ ముంజూరుకు చర్యలు తీసుకున్నారని అన్నారు. హైవే తో మిగులు భూములకు సర్వీస్ రోడ్ వలన మంచి డిమాండ్ పెరుగుతుందని స్థానిక ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, చింతకాని మండల తహసీల్దార్ అనంతరాజు, నేషనల్ హైవే అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూ హక్కుల కోసమే భూభారతి చట్టం : ఎమ్మెల్యే మట్టా

భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే.

వివరాలు 4లో

# ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వ నిధులు వినియోగం

పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షించిన ఎంపి, జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వ నిధులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.(సమావేశానికి ముందు కాశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఖమ్మం దిశ సమావేశంలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి, జీఎం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ, మున్సిపల్ కమీషనర్ లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, పీ.డీ. జాతీయ రహదారుల శాఖ అధికారులు నివేదికలు వివరించారు. సమీక్ష లో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులపై సమగ్రంగా సమాచారం అందిస్తే ఫాలో అప్ చేయడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. పి.ఎం.ఈ.జి.పి, ఇతర పథకాల క్రింద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు లాభం చేకూర్చాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో

- మిగతా 4లో

# మైనర్లకు బైక్ ఇస్తే పేరెంట్స్ పై కేసులు



వివరాలు 2లో

లైసెన్స్ లేకుండానే హై స్పీడ్ బైకులు నడుపుతూ పట్టుబడిన 31 మంది మైనర్లు

వారంలో 266 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

ఈ ఏడాది మూడు నెలలలో 243 రోడ్డు ప్రమాదాలు..

84 మంది మృతి... 686 మందికి తీవ్రమైన గాయాలు

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

# భూ భారతి చట్టం - రైతుల చుట్టం



వివరాలు 3లో

ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి

రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు

అవగాహన సదస్సులో పాల్గొన్న ఎంపీ, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

## నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ అభిషేకాగస్త్య, దరఖాస్తుదారులతో మాట్లాడుతూ. ఏ డివిజన్ నుండి వచ్చారో, ఏ సమస్య గురించి వచ్చారు తెలుసుకుని వాటి దరఖాస్తుదారుని సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు సంబంధిత అర్జీలను సంబంధిత విభాగాలకు అందజేసి, "ప్రతి దరఖాస్తు వెంటనే పరిశీలించాలి. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత అంశాలు తక్షణమే పరిష్కరించగలిగినవి అయితే, ఇప్పుడే పరిష్కారం చూపించాలి. శానిటేషన్‌కు సంబంధించిన అర్జీలు వస్తే అవి తక్షణమే పరిష్కరించేలా చూడాలని ఆ సమస్య పరిష్కారమైందా లేదా అనేది కమిషనర్ ఫీల్డ్ విజిట్ కి వచ్చి చెక్ చేస్తామని అన్నారు," వచ్చిన ప్రతి అర్జీ సమర్థవంతంగా పరిష్కారమయ్యేలా చూడాలని, సమస్యల పరిష్కారంలో ఆలస్యం లేకుండా, తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు ఆదేశాలు జారీ చేశారు.

## మైనర్లకు బైక్ ఇస్తే పేరెంట్స్ పై కేసులు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా పోలీసు యంత్రాంగం స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడు రోజుల్లో దాదాపు 31 మంది మైనర్ డ్రైవింగ్, 266 డ్రంకన్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులు, వెహికల్ ఓనర్లపై ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోను వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. మైనర్లు యాక్సిడెంట్ చేసి ఎదుటి వ్యక్తి చనిపోతే, అతడికి బైక్ ఇచ్చిన యజమానికి 3 ఏండ్ల జైలు శిక్ష, జరిమానా తప్పదని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వెహికల్స్ నడిపితే ఉపేక్షించే ప్రసక్తి లేదని, లైసెన్సు లేనివారికి వాహనాలు ఇవ్వవద్దని యజమానులకు సూచించారు. మైనర్లు బైకులు నడిపి దొరికితే న్యాయస్థానంలో శిక్ష /జరిమానా తప్పదని అన్నారు. మైనర్లకు వాహనాలిచ్చే తల్లిదండ్రులపై సైతం కేసులు నమోదు చేస్తామని, మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి వుంటుందని పెర్కొన్నారు. ముఖ్యంగా లక్షలు ఖర్చుచేసి కొనుగోలు చేస్తున్న యువత దానిని నడపడానికి అవసరమైన డ్రైవింగ్ లైసెన్స్ మాత్రం తీసుకోవడం లేదని, హై స్పీడుతో బైకులు నడుతున్నవారిలో మైనర్లే అధికం వున్నారని, ఉత్సాహంగా పరుగులు పెట్టే క్రమంలో యాక్సిడెంట్లకు కారణమవుతున్నారని, ఇలాంటి విషయాల్లో పిల్లలకు మంచిచెడు చెప్పాల్సిన భాధ్యత తల్లిదండ్రులపై వుందని అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని అన్నారు. ఈ ఏడాది మూడు నెలలలో 243 రోడ్డు ప్రమాదాలు జరిగితే ..84 మంది మృతి చెందారని,మరో 686 మందికి తీవ్రమైన గాయాలు అయ్యాయని పెర్కొన్నారు.

## ఇంటి పన్నుపై ఐదు శాతం రేబేట్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) :** స్థానిక ఇంటి పన్ను చెల్లింపుదారులందరికీ "ఎర్లీ బోర్డు స్కీం" ప్రకారం 5% రిబేట్ పొందే అవకాశం కల్పించబడుతోంది. ఈ అవకాశానికి ఈ నెల చివరి వరకు అవకాశం ఉంటుందని తెలిపారు , ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రతి ఇంటి యజమాని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

# ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వ నిధులు వినియోగం

**(మొదటి పేజీ తరువాయి..)**

నూతన రంగాలలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులతో సమావేశం నిర్వహించి వాటి మురుగు నీటి నిర్వహణ పై రివ్యూ నిర్వహించాలని అన్నారు. పట్టణంలో జరిగే అభివృద్ధి పనుల గురించి ఎప్పటికప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని తెలిపారు. వైద్య శాఖ పరిధిలో ఇబ్బందులపై రిపోర్ట్ అందించాలని ఎంపీ తెలిపారు. జిల్లాలో ఎక్కడ అదనపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవసరం ఉన్నది, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అవసరమో ప్రతిపాదనలు అందించాలని తెలిపారు. కేంద్ర పథకాల నుంచి వచ్చే నిధులను మరింత సమర్థవంతంగా వినియోగించుకునేందుకు అవసరమైన రిపోర్టులను అధికారులు అందించాలని అన్నారు. ప్రజా ప్రతినిదులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేయాలని ఎంపి అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఆడపిల్లలు పుడితే పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించే దిశగా జిల్లా యంత్రాంగం తరుపున స్వీట్ బాక్స్ తో వెళ్ళి సదరు కుటుంబ సభ్యులను అభినందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ఖమ్మం నగరంలో షాపింగ్ మాల్స్ లలో దివ్యాంగులకు అనుకూలంగా ఉండేలా ర్యాంప్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ఇతర పథకాలపై విస్తృతంగా యువతకు, మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళల కోసం ఇందిర మహిళ శక్తి, ప్రత్యేక పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సంయుక్తంగా వినియోగించు కుంటూ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. పి.ఎం.ఈ.జి.పి, ఇతర పథకాలలో వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి అర్హులకు యూనిట్ మంజూరు చేయాలని, బ్యాంకుల దగ్గర అధికంగా పెండింగ్ ఉండకుండా చూడాలని అన్నారు. మనం ఎటువంటి దరఖాస్తులను తిరస్కరించినా తగిన కారణాలు తెలియజేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో పి.ఎం.ఈ.జి.పి, కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామం నుంచి దరఖాస్తులు స్వీకరించి స్క్రూటినీ చేయించాలని అన్నారు. రేషన్ షాపులకు అవసరమైన మేర సన్న బియ్యం స్టాక్ తమ దగ్గర ఉందని, ప్రతి నెలా ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి రేషన్ షాప్ లకు తరలించాలని అన్నారు. ప్రతి రేషన్ షాపు ఒకటో తేదీ నుంచి సన్న బియ్యం రేషన్ పంపిణీ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రత్యేకంగా పిల్లలకు ఆంగ్ల భాష పరిజ్ఞానం పెరగాలని 64 వి కేన్ లర్న్ ఇంగ్లీష్ ల్యాబ్స్ ప్రారంభించామని అన్నారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో 50 కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసినట్లు అన్నారు. ఖమ్మం జిల్లాలో అంధులకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటుకు కృషి చేయాలని కలెక్టర్, ఎంపిని కోరారు. జిల్లాలో ఉన్న 20 భవిత సెంటర్లకు దివ్యాంగులను రవాణా చేసేందుకు కూడా ఏదైనా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. మహిళా సంఘాల ద్వారా కలెక్టరేట్, బస్టాండ్ వంటి జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో స్త్రీ టీ స్టాల్ ఏర్పాటు చేశామని, అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయాల వద్ద మహిళా సంఘాలతో జిరాక్స్ షాపుల ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే పదార్థాలకు బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించేందుకు మహిళా మార్ట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి అవసరమైన భూసేకరణ పూర్తి చేశామని అన్నారు. సమీక్ష లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూలి తనికెళ్ళ నుండి కొణిజర్ల, పల్లిపాడు, వైరా మీదుగా రోడ్డు వైడ్నింగ్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందున అవసరమైన చోట అదనపు రేషన్ షాపులను ఏర్పాటు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద మంజూరు చేసిన పనులను పాఠశాలలు పునః ప్రారంభ సమయం కంటే ముందు పూర్తి చేయాలని అన్నారు. సింగరేణి మండలంలో గాంధీపురం కేంద్రంగా అదనపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. వైరా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలో ప్రజల సంక్షేమ కోసం గ్రౌండ్ చేసిన వివిధ పథకాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో తెప్పించుకునేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారూ...మా గోడు పట్టించుకోండి...!

### మార్కెట్ ప్రధాన గేట్ కు తాళాలు వేసి నిరసన

### అస్తవ్యస్తంగా మారిన కొనుగోలు పై రైతులు అగ్రహం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి :** నెల రోజులు దాటిన కాంటాలు వేయటం లేదని... కాంటా వేసిన బస్తాలను ఎగుమతి చేయటం లేదని.... తమ గోడు ను పట్టించుకోవాలనీ రైతులు ఆందోళనకు దిగారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని రైతులు సోమవారం మార్కెట్ ప్రధాన గేటు కు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. అధికారులు, సిబ్బందిని లోపలికి రాకుండా అడ్డుకున్నారు. ప్రభుత్వం. అధికారుల తీరు పై మండిపడ్డారు. నెల రోజులు దాటుతున్న పట్టించుకోవటం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో కార్యాలయం కు వస్తున్న ఏవో యం.రాధ, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వద్ద రైతులు గోడు వినిపించారు. కాంటాలు వేయక... వేసిన ధాన్యం బస్తాలు ఎగుమతులు లేక... మిల్లుల వద్ద దిగుమతులు జాప్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మండిపడ్డారు.కేంద్రం నిర్వహాకులు తీరు పై అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా అధికారులతో మాట్లాడి సమస్య ను పరిష్కారిస్తామని హమీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## గోపాలమిత్ర ద్వారా రైతులకు ఎనలేని సేవలు

### జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి :** గోపాల మిత్ర సూపర్వైజర్ శంకరయ్య రైతులకు అనేక సేవలు అందించారని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ కొర్లకుంట్ల నాగేశ్వరరావు అన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు గ్రామంలో సూపర్వైజర్ శంకరయ్య పదవీవిరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రైతుల ప్రయోజనాల కోసం నిరంతరం పని చేశారని అన్నారు. ఆయన ఉద్యోగం కు మాత్రమే విరణమణ కానీ సేవలకు కాదని అన్నారు. ఆయన సేవలు రైతులకు ఇంకా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు సంజన్రెడ్డి, ఆశోక్, గోపాలమిత్ర లు బీ.నారాయణ, ఆంజనేయులు, తాజ్పాషా. మస్తాన్. రాము, సైదయ్య, అరుణ, వెంకటేశ్వర్లు, ప్రసాద్, నాగేశ్వరరావు, వెంకటాది. నరేష్, పాండురంగయ్య తదితరులు.



# భూ భారతి చట్టం - రైతుల చుట్టం

### ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి

### రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు

### అవగాహన సదస్సులో పాల్గొన్న ఎంపీ, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



**సత్తుపల్లి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం రైతుల చుట్టంగా మారనుందని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం సత్తుపల్లి లోని వేంసూర్ రోడ్ లోగల రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ మాట్లాడుతూ గతంలో పదేళ్లు పాలించిన సర్కార్ ధరణి చట్టం పేరిట రైతులను కష్టాల పాలు చేసిందని అన్నారు. సర్వే నెంబర్ ఉన్న భూమి పత్రాలలో లేక రైతులు చాలా అవస్థలు పడ్డారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు ప్రత్యేక శ్రద్ధతో ఏడాది పాటు శాస్త్రీయంగా రైతుల పక్షాన సానుకూల అంశాలు జోడించి ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. గతంలో అన్ని ప్రాంతాల రైతులు ఇబ్బంది పడ్డారని ఇప్పుడున్న ప్రభుత్వం అవన్నీ సరిచేస్తూ అన్నదాతలకు అండగా నిలుస్తుందని అన్నారు. ప్రతి భూ కమతానికి ప్రత్యేక నెంబర్ కేటాయిస్తూ భూధార్ కార్డును ఆధార్ కార్డ్ మాదిరిగా పొందాలని సూచించారు. పాసుబుక్కులలో తప్పిదాలను సరి చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం సర్వేతోనే సాధ్యం అవుతుందని భావించి భూ భారతి చట్టంలో పొందుపర్చడం జరిగిందని, ఇందులో భాగంగా జి.పి.ఎస్ సాంకేతికతతో కూడిన యంత్రాలతో సర్వే చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామానికి సర్వేయర్లను కేటాయించి సర్వే పూర్తి చేస్తామని, మండలంలో సర్వేయర్ సర్వే సరిగా జరిగినట్లు ధృవీకరణ జరుపుతారని అన్నారు. వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ చేసే ముందు తప్పనిసరిగా కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ తర్వాత మాత్రమే భూ హక్కుల బదలాయింపు జరగాలని కొత్త చట్టంలో చేర్చుకున్నామని, దీని వల్ల వివాదాలకు తావు లేకుండా ఉంటుందని అన్నారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునేందుకు భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ కోర్టులను ప్రవేశ పెట్టిందని అన్నారు. నిర్దేశిత సమయంలో ప్రజలకు సేవలు అందేలా చట్టంలో అధికారులపై బాధ్యత పెట్టడం జరిగిందని అన్నారు. భూ హక్కుల రికార్డు మ్యూటేషన్ దరఖాస్తులను 30 రోజులలోగా పూర్తి చేయాలని, చేయని పక్షంలో దరఖాస్తు ఆటోమేటిక్ గా ఆమోదం పొందుతుందని అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో ఎవరిని సంప్రదించకుండా ధరణి చట్టం ప్రవేశపెట్టి చాలా మంది రైతులను కష్టాల పాలు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం డిప్యూటీ సీఎం, వ్యవసాయ, రెవెన్యూ శాఖల మంత్రివర్యులు, నిపుణులు, రైతులు, మేధావులతో చర్చించి నూతన చట్టం తీసుకొని వచ్చారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రజలు కోర్టులో పోరాడాలంటే అవసరమైన ఉచిత న్యాయ సలహా కూడా ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ న్యాయబద్ధంగా జరుగుతుందని అన్నారు. భూ హక్కుల రికార్డులపై అధికారులు ఇచ్చిన ఆర్డర్ పై అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ వద్ద అప్పీలు చేసుకునే అవకాశం ఉందని, గతంలో సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని అన్నారు. ప్రతి సమస్యపై క్షుణ్ణంగా చర్చించి వాటికి పరిష్కార మార్గాలు పొందుపర్చి భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, తహసిల్దార్ యోగేశ్వరరావు, మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, పిఏసిఎస్ చైర్మన్ చల్లగుండ్ల కిష్టయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రచార పోస్టర్లను సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే సంస్థలుగా పనిచేస్తున్నాయని అన్నారు. పోస్టర్లు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో, ముఖ్య ప్రాంతాల్లో ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక అగస్త్య, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి డా. బి. పురంధర్, ప్రాంతీయ సమన్వయ అధికారి వెంకటరామయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు కంప్యూటర్స్, ప్రింటర్స్ సరఫరాకు టెండర్లు ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### మే 9 లోపు టెండర్ ఫారాలు దాఖలు చేయాలి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన కంప్యూటర్స్, ప్రింటర్స్ సరఫరా చేయుటకు ఆసక్తి గలవారు టెండర్లు దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు 39 డెస్క్ టాప్ కంప్యూటర్స్, 3 ల్యాప్ టాప్ లు, 4 ప్రింటర్స్, 2 ప్రొజెక్టర్స్, 1 జిరాక్స్ మిషన్ సరఫరా చేయుటకు టెండర్లను దాఖలు చేయాలని తెలిపారు. ఆసక్తిగల వారు ఈ.ఎం.డి. మూడు లక్షలు టెండర్ ఫారం తో సమర్పించాలని, 5 వేల రూపాయలు డిస్ట్రిక్ ఈ గవర్నెన్స్ సొసైటీ పేరున డి.డి. రూపంలో చెల్లించి టెండర్ ఫారం పొంది, మే 9 లోపు టెండర్ ఫారం దాఖలు చేయాలని, మే 13న మధ్యాహ్నం 3 గంటలకు టెండర్లు ఓపెన్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వెంకటనర్సమ్మకు కాంగ్రెస్ నాయకులు నివాళులు

**తల్లాడ, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటల వెంకటాచారి మాతృమూర్తి వెంకటనరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి, మల్లవరం మాజీఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు దుండేటి కేశవరెడ్డి , ఐలూరి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



## వేసవి సెలవులలో పిల్లలు జాగ్రత్త

### ఈత సరదా విషాదంగా మారకూడదు

### చిన్నచిన్న నిర్లక్ష్యాలు ప్రాణ నష్టానికి దారి తీయవచ్చు

### కూసుమంచి ఎస్ఐ. నాగరాజు



**కూసుమంచి, ఏప్రిల్ 28, (ప్రజా జ్యోతి) :** వేసవిలో పాఠశాలలో కళాశాలకు సెలవులు రావడంతో ఎంతోమంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి ఈత నేర్చుకోవటానికి చెరువులు కాలువల వద్దకు ఈతకు వెళ్లి అవకాశం ఉన్నందున ఇట్టి కార్యక్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణం నష్టం జరుగుతుండటం వలన అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్త తీసుకోవాలని కూసుమంచి ఎస్.ఐ నాగరాజు సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడు ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈతను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రులు సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఈ విషయంలో తల్లితండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

## బిఆర్ఎస్ సభను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి :** ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ మహాసభకు తిరుమలాయపాలెం మండలం నుంచి భారీగా తరలి వచ్చిన బిఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరన్న ధన్యవాదాలు తెలియజేశారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధు పిలుపు మేరకు ఎన్నో రోజులుగా శ్రమించి, ఎన్నో ఆటంకాలను అడ్డుకొని విశేష స్పందన చూపించి తిరుమలాయపాలెం మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ నుంచి వేలాదిగా తరలివచ్చి కెసిఆర్ ఎల్కతుర్తి మహాసభను విజయవంతం చేసి బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటిన తిరుమలాయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తకు, మండల నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## ప్రకృతి వైద్యశాలలో ఆకస్మిక తనిఖీలు

**రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డా. ప్రమీలదేవి**



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రకృతి వైద్యశాలలో సోమవారం రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డా. ప్రమీలదేవి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు పరిశీలించి, ఓపి నమోదు వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన ప్రకృతి వైద్య సేవలు అందించాలని అన్నారు. సంబంధిత డాక్టర్ కనకలక్ష్మి అందిస్తున్న వైద్య సేవల గురించి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ బాబు నాయక్, ఫార్మసిస్ట్ సరేష్, ఎస్ఎన్ఓబీ వెంకటరాజు పాల్గొన్నారు.

## 139వ మే డే ను జయప్రదం చేయండి

**ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న**

**కుసుమంచి, ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి) :** 139వ మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల రద్దు కై పోరాడుదామని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న,కార్మిక లోకానికి పిలుపు ఇచ్చారు. మండల కేంద్రంలో 139వ మే డే పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భం గా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న 50 కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం కార్పోరేట్ అధిపతులు అంబానీ,ఆదానీ లకు ప్రజా సంపదను కట్టబెట్టేందుకే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక వర్గానికి మరణశాసనం విధించారని ఆయన అన్నారు. అన్నదాత రైతన్న అంటూ భారత వ్యవసాయ రంగాన్ని బలిపీఠం ఎక్కిస్తున్న నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక విధానాలను నివరిం చాలని ఐ వెంకన్న, పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను, అన్యాయాన్ని ప్రశ్నిస్తే, కార్మికుల్ని, నిర్బంధిస్తుందని ఆయన తెలిపారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వరంగ సంస్థలను అమ్మి వేయడం ఆపి, రక్షించాలని, ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26 తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ఐ వెంకన్న, డిమాండ్ చేశారు. 139 వ మే డే ను గ్లోబల్ పెట్టుబడి తప్ప గ్లోబల్ శివశక్తిని కాదని మేడే సందర్భంగా ఐఎఫ్టియు జాతీయ కమిటీ ప్రత్యేకంగా పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ, లౌకిక విలువలను పాతరేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని ఆయన అన్నారు. దేశంలోని కార్మికులందరికీ పీఎఫ్ ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని ఆయన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్వచ్ భారత్ లో అగ్ర భాగాన ఉన్న గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధి కేటాయించి, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చికాకు అమరవీరుల అమరత్వం స్ఫూర్తితో గ్రామ గ్రామీణ మేడే సభలు నిర్వహించి, కార్మిక ఉద్యమానికి సమర శంఖం పూరించాలని కార్మిక లోకానికి. పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎఫ్ టి యు నాయకులు మల్లెబోయిన అశోక్, బి. లింగ ,డి చంద్రు, ఎస్కే లాల్మియా, పి రామారావు, జె వినోద్ బి రాంబాబు, జి వెంకన్న, ఎన్ సైదులు తదితరులు పాల్గొన్నారు



# మద్యం వద్దు.. ఆరోగ్యం ముద్దు అంటూ ప్రభుత్వ ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం

**డ్రగ్స్, దుమాపాణం మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి**

**కూసుమంచి సంతలో అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు**

**కూసుమంచి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు అందరికీ వినూత్న రూపంలో అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాలకు సెలవు రోజున జన సమూహం ఉండే ప్రాంతాలకు వెళ్లి మత్తుతో కలిగే నష్టాలను వివరిస్తూ అందరిలో ఆలోచనను రేకెత్తిస్తున్నారు. మద్దిరాల మండలం,గోరంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాచకొండ ప్రభాకర్ తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. డ్రక్స్ నిర్మూలన కు తన వంతు బాధ్యతగా సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని వారాంతపు







సంతలో ప్రజలకు మద్యపానం, ధుమాపాణం గంజాయి వంటి మత్తు పదార్థాలు తాగువద్దని ఆరోగ్యానికి హానికరం అంటూ వివరించారు. మద్యం డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు అంటూకరపత్రాలు పంచి పెడుతూ అవగాహన కల్పించారు. మత్తుకు బానిసై యువత జీవితాలను ఆగం చేసుకోవద్దని, అలవాట్లు అదుపులో ఉంటేనే జీవితం అదుపులో ఉంటుందని పేర్కొన్నారు. నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలను పంచాడు. తన స్నేహితుడు మద్యానికి బానిసై అనారోగ్యంతో మరణించాడని దీంతో మనస్థాపానికి గురై ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ఇలాంటి దుస్థితి ఇంకెవరికి రావద్దని సదుద్దేశంతో ప్రతిరోజు విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహిస్తున్నాడు. మత్తు బారిన పడి, సమాజంలో యువత డ్రగ్స్ గంజాయి మద్యానికి బానిసలుగా మారి సంఘ విద్రోహ శక్తులుగా తయారవుతూ తమ తల్లి తండ్రులను బాధపెడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కొరకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలతో చేతిలో మైకుని పట్టుకొని విచిత్ర వేషధారణతో వినూత్నంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన చేస్తున్న ప్రచారం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భూ హక్కుల కోసమే భూభారతి చట్టం ఎమ్మెల్యే మట్టా

**భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం...**

**సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి**

**వేంసూరు లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే.**

**ఖమ్మం, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** భూ భారతి- కొత్త ఆర్ఓఆర్- 2025 తో భూ సమస్యలు వేగంగా పరిష్కారం అవుతాయని సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి అన్నారు. సోమవారం వేంసూరు మండలం, కందుకూరులోని సాయి సింధు ఫంక్షన్ హాల్లో జరిగిన భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ గత ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో ఎవరిని సంప్రదించకుండా ధరణి చట్టం ప్రవేశపెట్టి చాలా మంది రైతులను కష్టాల పాలు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం డిప్యూటీ సీఎం, వ్యవసాయ, రెవెన్యూ శాఖల మంత్రివర్యులు, నిపుణులు, రైతులు, మేధావులతో చర్చించి నూతన చట్టం తీసుకొని వచ్చారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రజలు కోర్టులో పోరాడాలంటే అవసరమైన ఉచిత న్యాయ సలహా కూడా ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ న్యాయబద్ధంగా జరుగుతుందని అన్నారు.భూ హక్కుల రికార్డులపై అధికారులు ఇచ్చిన ఆర్డర్ పై అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ వద్ద అప్పీలు చేసుకునే అవకాశం ఉందని, గతంలో సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని అన్నారు. ప్రతి సమస్యపై క్షుణ్ణంగా చర్చించి వాటికి పరిష్కార మార్గాలు పొందుపర్చి భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్ గౌడ్ భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి



చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం, వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యుటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, వేంసూరు తహసీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపీఓ రామ్మోహన్ రావు, ఏపీఎం అలివేలు, ఏఎంసి వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పా రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

